ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 29 : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన 32 పరీక్ష కేంద్రాల్లో 6,179మంది విద్యార్థులకుగానూ 5,972 మంది హాజరుకాగా.. 207 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ తెలిపారు. ఇందులో జనరల్ విద్యార్థులు 5,066 మందికిగానూ 172 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1,113 మందికిగానూ 35మంది పరీక్ష రాయలేదని వెల్లడించారు.

కల్వకుర్తిలో ఏడు కేంద్రాలు..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 29: కల్వకుర్తి పట్టణంలో ఏడు కేంద్రాల్లో గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు 1,259 మంది విద్యార్థులకుగాను 1,226మంది హాజరవగా, 33మంది గైర్హాజరయ్యారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎగ్జామ్ చీఫ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇద్దరు గైర్హాజరు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణ అధికారి వెంకన్న తెలిపారు. మొత్తం 132 మంది విద్యార్థులకు గానూ 130 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

కనుల పండువగా గంగాభవాని కల్యాణం

కొల్లాపూర్‌లో గంగాభవాని కల్యాణోత్సవాన్ని దర్శిస్తున్న బ్రాహ్మణులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 29 : పట్టణంలోని గంగాభవాని ఆలయంలో 32వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం బ్రాహ్మణుల వేదమంత్రోచ్ఛారణలు మంగళవాయిద్యాల మధ్య గంగాభవాని కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం 6:30 గంటల నుంచి గంగాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10గంటలకు అమ్మవారికి వస్త్ర సమర్పణ, అనంతరం గంగాభవాని కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి వెంకట్ రామారావు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య హాజరై అక్షింతలు వేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు వడిబియ్యం, కానుకలు వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు తెప్పోత్సవం, అనంతరం అమ్మవారికి రథోత్సవం, శోభాయాత్ర నిర్వహించారు.

నేడు వైస్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

- ఇప్పటికే ఆర్డీవోకు వినతి
- బీఆర్ఎస్‌వైపే సభ్యుల మెజార్టీ

కొల్లాపూర్, ఫిబ్రవరి 29 : ఎర్రకపోయి వచ్చి ఇరుక్కపోయినట్టైంది కొల్లాపూర్ మాజీ ఎంపీపీ భోజ్యానాయక్ పరిస్థితి. ఇన్‌చార్జి ఎంపీపీగా ఉన్న భోజ్యానాయక్‌ను పీఠం నుంచి దింపేసి బుధవారం బీఆర్ఎస్ నుంచి నూతన ఎంపీపీగా రజితా భాస్కర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఉన్న వైస్ ఎంపీపీ పదవిని ఊడగొట్టి పంతం నెగ్గించుకోవాలని చూస్తున్నారు కారు పార్టీ ఎంపీటీసీలు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వైస్ ఎంపీపీ భోజ్యానాయక్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినందుకు బీఆర్ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ ఫిబ్రవరి 6న ఆర్డీవో నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. దీంతో ఇప్పటికే ఎంపీటీసీలకు ముందస్తు సమాచారం నిమిత్తం నోటీసులను అందజేసి శుక్రవారం కొల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ప్రత్యేక సమావేశానికి హాజరుకావాల్సిందిగా ఆర్డీవో నోటీసులో పేర్కొన్నారు. మెజార్టీగా ఉన్న ఎంపీటీసీ ప్రవేశపెట్టిన ప్రతిపాదనతో ఈ అవిశ్వాస పరీక్షలో బీఆర్ఎస్ నెగ్గనున్నది. మొత్తం 9మంది ఎంపీటీసీల్లో సింగవట్నం ఎంపీటీసీ గాదెల సుధారాణి ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. దీంతో మిగతా బీఆర్ఎస్ ఎంపీటీసీలు నలుగురు, అదే పార్టీ మద్దతుతో గెలిచిన మరో ముగ్గురు సభ్యుల మెజార్టీ ఉండడంతో వైస్ ఎంపీపీ భోజ్యానాయక్ తన పదవిని కోల్పోవడం ఖాయం. ఇందులో సందేహమే లేదని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఒకేసారి పలుకొలువులకు ఎంపిక

- ప్రతిభ చాటిన మన్ననూర్, పెద్దకారుపాముల యువకులు

అక్షయ్‌కుమార్

వెంకటేశ్వర్లు

అమ్రాబాద్, ఫిబ్రవరి 29 : పేదరికంలో పుట్టినా ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆకాంక్ష, పట్టుదలతో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు నల్లమలకు చెందిన అక్షయ్‌కుమార్. అమ్రాబాద్ మండలం మన్ననూర్‌కు చెందిన దాసరి మీనమ్మ, జైపాల్ దంపతుల కుమారుడు దాసరి అక్షయ్‌కుమార్ బుధవారం వెలువడిన గురుకుల పరీక్ష ఫలితాల్లో ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. గురుకుల ఇంగ్లీష్, టీజీటీ, పీజీటీ జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబం ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినప్పటికీ, కోచింగ్‌లు లేకపోయినా చదువుకు అవేమీ అడ్డురావనేలా పట్టుదలతో చదివి అనుకున్నది సాధించాడు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

మూడు ఉద్యోగాలకు ఎంపిక

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 29 : మండలంలోని పెద్దకారుపాముల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. చంద్రమౌళి, అలివేలమ్మల కుమారుడు వెంకటేశ్వర్లు ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షల్లో లెక్చరర్‌గా, గురుకుల పీజీటీ, టీజీటీ పరీక్షల్లో ఎంపికయ్యాడు. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో గురువారం గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విష్ణు, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, దొండ శ్రీనివాసులు వెంకటేశ్వర్లుని అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319447-All

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా వడ్ల సిద్ధార్థ తండ్రి వడ్ల కమలాకర్, వయస్సు: 19 సం॥లు, వృత్తి: విద్యార్థి, బల్మూరు గ్రా॥, మం॥ బల్మూరు, నాగర్‌కర్నూల్ జిల్లా. తేది: 06-01-2024 రోజున ఇల్లు మార్చి చేసే సమయమున నా ప్రాపర్టికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 2366/2023 (సబ్ రిజిస్ట్రారు కార్యాలయం, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో) పడిపోయినది, కావున ఎవరికైనా దొరికినచో దయచేసి ఈ క్రింది నంబర్‌ను సంప్రదించగలరు.
8639023454

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా వడ్ల కమలాకర్ తండ్రి వడ్ల లక్ష్యయ్య వయస్సు: 43 సం॥లు, వృత్తి: జజనెస్, బల్మూరు గ్రా॥, మం॥ బల్మూరు, నాగర్‌కర్నూల్ జిల్లా. తేది: 06-01-2024 రోజున ఇల్లు మార్చి చేసే సమయమున నా ప్రాపర్టికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 3993/2023 (సబ్ రిజిస్ట్రారు కార్యాలయం, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో) పడిపోయినది, కావున ఎవరికైనా దొరికినచో దయచేసి ఈ క్రింది నంబర్‌ను సంప్రదించగలరు.
9948009030

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పని ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలి

- డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు

ఉపాధి పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు

బిజినేపల్లి, ఫిబ్రవరి 29 : కూలీలు పనిచేసే చోట జాగ్రత్తలు పాటించాలని డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు సూచించారు. మండలంలోని మంగనూరు, గంగారం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న కాల్వల్లో పూడికతీత పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ మస్టర్‌ను వెరిఫికేషన్ చేసి ఎక్కువ గంటలు పని చేసిన వారికి అధిక వేతనం లభిస్తుందన్నారు. అనంతరం నర్సరీలను పరిశీలించి.. ఎండలు ఎక్కువగా ఉన్నందున షెడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. సైన్‌బోర్డు పెట్టి క్రమం తప్పకుండా మొక్కలకు నీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కతలప్ప, ఏపీవో మల్లికార్జున్, రాజు, కురుమూర్తి, విమల తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో మాక్ పోలింగ్ నిర్వహించాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 29: ఎన్నికల అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో మాక్ పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ విద్యాధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో విద్యార్థులు తెలుసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

నర్సరీ పరిశీలన

గోప్లాపురంలోన నర్సరీనిప రిశీలిస్తున్న తాసీల్దార్ హిమబిందు

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని గోప్లాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని గురువారం తాసీల్దార్ హిమబిందు పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు వాటికి సాగునీరు అందించి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సువర్ణలతను ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలోని ఇంటి పరిసరాల్లో హరిత హారం ద్వారా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తాసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శివన్నగౌడ్, గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామస్తులు ఉన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకల్లో అచ్చంపేట యువకులు

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 29: సికింద్రాబాద్‌లోని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో అచ్చంపేటకు చెందిన యువకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్ర వంశీనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మమతబాయి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని ఇఫ్కో ఫర్టిలైజర్ దుకాణాన్ని గురువారం మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ వివరాలను పరిశీలించారు. దీంతోపాటు ఎరువుల విక్రయానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీవోఎస్ మిషన్‌లో ఉన్న స్టాక్, దుకాణంలో ఉన్న స్టాక్‌ను సరిచూశారు. అనంతరం ఆగ్రో కేంద్రాలను పరిశీలించారు.

గెస్ట్ లెక్చరర్‌ను అభినందించిన మంత్రి

నాగరాజునుఅభి నందిస్తున్న మంత్రి జూపల్లికృ ష్ణారావు

కొల్లాపూర్,ఫిబ్రవరి 29: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుడు నాగరాజు చరిత్రశాస్త్రంలో ఎంఫిల్ చేసి బంగారు పతకాన్ని సాధించారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో చరిత్రలో చేసిన పరిశోధనకు బంగారు పతకం అందుకున్నారు. దీంతో తన సహచరులతో నాగరాజు గురువారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావును కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ఆయన్ని అభినంధించారు.

మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

తాడూరు, ఫిబ్రవరి 29 : మండలంలోని ఐతోల్‌లో మైసమ్మ ఆలయంలో గురువారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రోహిణి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

సైన్స్ ఫెయిర్‌లో మొదటి బహుమతి

డీఈవో గోవిందరాజులు చేతులమీదుగా మొదటి బహుమతి అందుకుంటున్న సానియా

బిజినేపల్లి, ఫిబ్రవరి 29 : జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని కారుకొండ పాఠశాల విద్యార్థిని సానియాకు మొదటి బహుమతి లభించింది. 2023-24 సంవత్సరానికి గానూ ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో కారుకొండ ప్రాథమిక పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సానియాకు అగ్రికల్చర్ ఇరిగేషన్ విత్ సోలార్ సిస్టమ్ అనే అంశంలో ప్రథమ బహుమతి రాగా, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా సానియాను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రెండో బహుమతి..

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 29 : జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో జనరల్ జూనియర్ విభాగంలో పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని నవిజ్ఞకు రెండో బహుమతి వచ్చింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని అభినందించారు.

ఘనంగాస్వ పరిపాలనది నోత్సవం

అమ్రాబాద్, ఫిబ్రవరి 29: మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలోని తెలంగాణ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులు, ఇతర అధికారులుగా వ్యవహరించి తోటి విద్యార్థినులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు లక్ష్మి, మాసమ్మ, అనిత, కిషన్, సుజాత, పద్మ, భాగ్యలక్ష్మి విద్యార్థినులు పాల్గొన్నారు.

జంగంరెడ్డిపల్లిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

రేషన్‌కార్డు ఈకేవైసీ చేయించుకోవాలి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 29 : మండలంలోని అన్ని గ్రామాల్లో సమీప రేషన్‌దుకాణాలు, మీసేవా కేంద్రాల్లో రేషన్‌కార్డు లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవాలని తాసీల్దార్ ఇబ్రహీంఅలీ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈకేవైసీ చేయించుకోని లబ్ధిదారులకు మార్చి నుంచి రేషన్ సరుకులు ఇవ్వరని తెలిపారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ఉప్పునుంతల/తాడూరు, ఫిబ్రవరి 29: మండలంలో శుక్రవారం నుంచి 30వ తేదీ వరకు పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి నరేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ట్యూటర్‌కు సన్మానం

కొల్లాపూర్,ఫిబ్రవరి 29 : పట్టణంలో ముదిరాజ్ సంఘ భవనంలో ఆ సంఘం సేవాదళ్ కన్వీనర్ దుర్గాప్రసాద్ బృందం ఆధ్వర్యంలో ఉచిత స్టడీ సెంటర్ నిర్వహిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక ట్యూటర్ పనిచేస్తున్న గణపతిని సెంటర్ నిర్వాహకులు శాలువాకప్పి గురువారం సన్మానించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికి జామెట్రి బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోట్ల అరుణ, తూర్పునారాయణ, తూర్పు కుమారస్వామి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 29 : జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులో లలితా సహస్ర నామ సేవా సమితి, ఆకారపు కుమారస్వామి ఛారిటబుల్ ట్రస్ట్, జ్ఞానేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు అన్నదానం, వసతి ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాథం తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు శంకరయ్య, నర్సింహస్వామి, రవికుమార్, శ్రీనాథ్, ఓంకార్, బాలస్వామి, రామానంద, మహిళలు ఉన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

శ్రీశైలం, ఫిబ్రవరి 29 : శ్రీశైల మహా క్షేత్రంలో ఘనంగా జరిగే మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం చేశామని ఈవో పెద్దిరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. మండల దీక్షలు చేసుకుని స్వామి అమ్మవార్ల దర్శనానంతరం జ్యోతిర్ముడి సమర్పణ తరువాత దీక్షా వస్త్రాలను పరిసరాల్లో పారవేయకూడదని శివస్వాములను కోరారు. 5వ తేదీ వరకు మాత్రమే జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు నిర్ణీత సమయంలో ఉచిత స్పర్శ దర్శనం కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలతో మూడు ప్రత్యేక క్యూలైన్లద్వార ఉభయ దేవాలయాల్లో దర్శన ఏర్పాట్లు చేశామన్నారు. మహాశివరాత్రి పర్వదినాన జరిగే పాగా అలంకరణ కార్యక్రమానికి ఆలయ ప్రాంగణంలో సుమారు 11వేల మంది భక్తులు తిలకించేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు.

మాలధారులకువై ద్యపరీ క్షలు

శిబిరంలో చికిత్స చేస్తున్న సిబ్బంది

బిజినేపల్లి, ఫిబ్రవరి 29 : మహాశివరాత్రి సందర్భం గా శివమాలాధారణ స్వీకరించిన భక్తులు కాలినడకన శ్రీశైలం వెళ్తున్న సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిలో ఉచిత చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాదయాత్రగా వెళ్లే వారికి ప్రథమ చికిత్సలతోపాటు అవసరమైన వారికి మందులు అందించారు. అదేవిధంగా పాలెం వెంకటేశ్వర ఆలయం ఆవరణలో శివస్వాములు, పాదయాత్ర చేసే భక్తులకు కొండాపూర్ సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 5వ తేదీ వరకు మధ్యాహ్నం భోజనం అందించనున్నారు. కార్యక్రమంలో చెన్నయ్య, శ్రీను, విజయ, లక్ష్మీనర్సింహాస్వామి, జగదీశ్, యాదగిరి, జ్యోతి, పద్మ, కిష్టమ్మ, అబ్దుల్‌సలీమ్ తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీఅం దజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి 29: మండల పరిధిలోని బర్కత్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో దవాఖాన ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి రూ.2.50 లక్షలు ఎల్‌వోసీ మంజూరైంది. బుధవారం బీరయ్య కుమారుడికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, రాములు యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, మాడ్గుల మండల సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

సీఐ నాగార్జున నుంచి పరీక్ష ప్యాడ్లుతీ సుకుంటున్నవిద్యా ర్థులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 29: అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు కల్వకుర్తి సీఐ నాగార్జున పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలని, కష్టపడితేనే ఫలితం వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, హెచ్ఎం ప్రసూన, ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, శివప్రసాద్, సాయిబాబా, అమ్మ ఫౌండేషన్ సభ్యులు రవి, నరేశ్, సాయి, శివ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకుందాం

వెల్దండ, ఫిబ్రవరి 29: మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయరాదని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. గురువారం వెల్దండ మండలం చెదురుపల్లిలో డంపింగ్‌యార్డు, సెగ్రిగేషన్‌షెడ్డు, వన నర్సరీని సందర్శించారు. వానకాలం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం జీపీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, టీఏలు రాజ్‌కుమార్ సత్యం, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 29: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, క్షేమదాయకమని కల్వకుర్తి డీఎం సుభాషిణి అన్నారు. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు. గురువారం కల్వకుర్తి డిపోలో మధ్యాహ్నం 12గంటల నుంచి ఒంటిగంట వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికులు, వ్యాపారులు, ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి స్వేత ఉన్నారు.

పాఠశాలల్లోనూ 'గృహజ్యోతి' వర్తింపజేయాలి

అచ్చంపేటరూరల్/ ఉప్పునుంతల, ఫిబ్రవరి 29 : 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం మండల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందజేసి పాత బకాయిలను రద్దు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో ఎక్కువగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులే విద్య అభ్యసిస్తున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 29 : బైక్‌ను బొలేరో ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి మండలంలోని మల్కాపూర్ గేట్ సమీపంలో చోటు చేసుకున్నది. తాడూరు ఎస్సై మహేశ్ కథనం మేరకు.. నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ (39) బైక్‌పై వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం మల్కాపూర్ గేటు సమీపంలో ఢీకొట్టింది. దీంతో అతడి ముఖానికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా, బొలెరో డ్రైవర్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితులకు ఆర్థిక సాయం